# మాంసాహారం తినవచ్చా?

చాలామంది ఆధ్యాత్మికవేత్తలు మాంసాహారం తినకూడదని ఖచ్చితంగా చెబుతున్నారు, తింటే సమస్యల్లో కూరుకుపోతారని భయపెట్టి ఇతరులను మార్చడానికి ప్రయత్నిస్తున్నారు. ఇలా చేయడం సరియైనదే. ఒక స్థాయి వరకు నియమ-నిబంధనల యొక్క, భయాల యొక్క సహాయం ఉంటేనే ఎదగుదల అనేది సాధ్యమౌతుంది. కాని న్యూఎనర్జీ కాన్సెప్ట్‌లో ఎలాంటి నియమాలు కాని భయపెట్టడాలు కాని మార్చడాలు కాని ఉండవు. కేవలం సలహాలు సూచనలు మాత్రమే ఉంటాయి. ఎందుకంటే ఇది పి.హెచ్.డి కోర్స్ లాంటిది. ఇక్కడ మీరు ప్రతీది అనుభవపూర్వకంగా తెలుసుకోవాలి. ఇక్కడ మీరు ఏ స్థితిలో ఉన్నారో అక్కడ నుంచి ఒక్కొక్క మెట్టు ఎక్కాలి.

ఈ న్యూఎనర్జీ కాన్సెప్ట్‌లో మీరు కోరికలను ప్రేమతోటి జయించాలి. అలాకాక మీరు బలవంతంగా దానిని ఆపివేసినా, అణచివేసినా ఆ కోరిక మరింత బలపడే అవకాశం ఉంది. నా విషయానికి వస్తే, నేను బ్రాహ్మణ కుటుంబంలో పుట్టాను, కాబట్టి నేను మాంసాహారం తినేవాడిని కాదు. నేను ఇంటర్ చదువుతున్నప్పుడు, లావు అవ్వడానికి కొన్నిసార్లు గ్రుడ్డు మాత్రం తినేవాడిని. కాని న్యూఎనర్జీలోకి వచ్చిన తర్వాత నాకు అన్నింటి పట్ల

దివ్యమైన భావన రావాలని సంకల్పించాను. తర్వాత నాకు మాంసాహారం తింటేనే దానిపై దివ్యమైన భావన కలుగుతుందని నాకు అనిపించింది. అప్పుడు నేను అన్నీ చేస్తేనే దివ్యమైన భావన వస్తుందా? కొన్ని చూసి కూడా దివ్యమనే భావనను తెచ్చుకోవచ్చు కదా, తినేవాళ్ళను నేను దివ్యమనే భావనలో చూస్తున్నాను కదా, ఇప్పుడు మాంసం తినమంటావు, ఆ తర్వాత చంపితేనే హంతకుల మీద ప్రేమ వస్తుందని అంటావు, ఇదంతా అవసరమా... అన్నం ఉడికిందా లేదా అని 2,3 మెతుకులు చూస్తే సరిపోతుంది కదా అని ఆ మాంసాహారం శక్తితోటి వాదించాను.

అయినా కూడా మాంసాహారం తినమని నా లోపల నుంచి ఒత్తిడి వచ్చింది. అప్పుడు నేను సరే తింటాను అని హోటల్‌కి వెళ్ళి చికెన్ బిర్యాని ఆర్డర్ చేశాను. అప్పుడు దానిని చూసిన వెంటనే నాకు కడుపులో తిప్పినట్టు అనిపించి తినలేకపోయాను. అయినా కూడా ఆ రైస్‌ని కొద్దిగా తిని, మై డియర్ మాంసం ఎనర్జీ, నువ్వు సంతృప్తి చెంది నన్ను ఆత్మ స్థితికి తీసుకువెళ్ళు అని దానికి సలహా ఇచ్చాను, తర్వాత నేను 4,5 సార్లు గ్రుడ్డుతిని ఆ ఎనర్జీని సంతృప్తిపరచాను. ఆ తర్వాత గ్రుడ్డు తిన్నప్పుడు నా కడుపులో తిప్పినట్టు అనిపించడం వలన దానిని

కూడా తినడం పూర్తిగా ఆపేశాను. కాని నా ముందు ఎవరైనా మాంసాహారం తింటే వారి పట్ల ఎలాంటి ద్వేష భావన లేకుండా, వారిని మార్చాలని చూడకుండా, వారిని ఉన్నది ఉన్నట్టుగా అంగీకరించి దివ్యంగా చూస్తాను.

కాని నాకు శాకాహారంలో కొన్ని వంటకాల పట్ల చాలా ఇష్టం ఉండేది. ఎప్పుడైతే వాటిని ప్రేమతోటి మంచి వద్దు-చెడు వద్దు అని ఎంజాయ్ చేస్తూ తిన్నానో, అప్పుడు వాటి పట్ల నాకు ఉన్న అతి ఇష్టం సహజంగా తగ్గిపోయింది. చాలా ఇష్టంగా ఆ ఆహారాన్ని తినేవాడిని, అంటే ఇది తినడానికే, ఈ అనుభవాన్ని పొందడానికే నేను భూమి మీద జన్మను తీసుకున్నాననే భావనతో. ఇలా చేయడం వల్ల ఇప్పుడు అన్నింటిని సమంగా ఎంజాయ్ చెయ్యగలుగుతున్నాను. నాకు అన్నింటి పట్ల ఉన్న అడిక్షన్ మరియు బంధం తగ్గిపోయింది.

అందువలన మీకు మాంసాహారం తినాలని అనిపిస్తే, దానితో ప్రేమతోటి ఇలా మాట్లాడి తినండి. మై డియర్ మాంసాహారం నేను నిన్ను ప్రేమతోటి తింటున్నాను. నాకు నీ ద్వారా మంచి వద్దు-చెడు వద్దు, నేను ఇప్పటి నుంచి నిన్ను నిర్గుణ భావనతో తింటాను, అలాగే నేను నిన్ను తినకుండా ఉండగలిగే స్థితికి మరియు మాంసాహారం తినాలనే కోరికను జయించే స్థితికి నువ్వే నన్ను దగ్గర ఉండి

తీసుకువెళ్ళు అని తినండి. ఆ తర్వాత దానికి సంబంధించిన నమ్మకాలను, అంటే ఉదాహరణకు మాంసాహారం తింటే పాపం, కొలస్ట్రాల్ పెరుగుతుంది, బలం వస్తుంది మొదలైన నమ్మకాలు తీసెయ్యాలి.

ఎప్పుడైతే మీరు దానిని పూర్తి ప్రేమతోటి ఆస్వాదిస్తూ తింటారో: అంటే దానిలో ఉన్న మాంసాన్ని, మసాలాను, దాని వాసనను, మిగతా వాటన్నింటిని ఎరుకలో ఉండి ఆస్వాదిస్తూ తిన్నప్పుడే దాని నుంచి బయటపడగలరు మరియు ఆ కోరికను జయించగలరు. రుచి అనేది నోటికే కనుక ప్రతి ముద్దను ఎక్కువ సేపు నోట్లోనే నములుతూ రుచిని ఆస్వాదించండి. ఇలా మీరు తిన్న తర్వాత మీకే కొన్ని రోజులకు దానిని తినాలని అనిపించదు. కాని మీకు దానిని తినాలని అనిపించినప్పుడు, ఆ కోరికను అణచివేసుకోకుండా ఆస్వాదిస్తూ తినండి. ఆఖరి స్థితి మాత్రం తినకున్నా ఆనందంగా ఉండగలగడమే.

ఎందుకంటే మీరు మరియు మీ శరీరం ఒక స్థితికి చేరిన తర్వాత, మీ శరీరం మాంసాహారాన్ని జీర్ణం చేసుకోలేదు. అది కేవలం సులభంగా జీర్ణం చేసుకోగలిగే వస్తువులనే తినమని సూచిస్తుంది. కాని ఆ స్థితికి చేరే మార్గం నేను పైన చెప్పిన విధంగా చేస్తేనే, మీరు సహజంగా మాంసాహారం తినకుండా ఉండగలుగుతారు. కోరికలను

చంపుకోకూడదు, కోరికలను జయించాలి, అదే న్యూ ఎనర్జీ కాన్సెప్ట్.

ఇదేంటి ఈయన ఇలా చెబుతున్నాడు మనం దీనిని ప్రేమతో తినడం మొదలుపెడితే, మనం దీనిని వదలి పెట్టగలమా? అని మీకు అనిపించవచ్చు. నేను ఎక్కడికి వెళ్ళినా అందరూ నన్ను ఇదే ప్రశ్న వేస్తున్నారు - మాంసాహారం తినవచ్చా? మాంసం తింటే పాపం కదా? దానికి నేను ఏం సమాధానం చెబుతున్నానంటే.... దోమలను చంపితే పాపం కాదా, చెట్లను నరికితే పాపం కాదా, ప్రతీ దానిలో ప్రాణం ఉంది. దానికి మరణించే సమయం వస్తే తప్ప మీరు చంపలేరు, మీకు తినాలనే కోరిక ఉంటే తినండి అని చెబుతున్నాను. మీకు మీరుగా ప్రతీ దానిని అనుభవపూర్వకంగా తెలుసుకోండి. అది తింటే పాపం వస్తుంది, ఇది తింటే పుణ్యం వస్తుందని మీకు ఎలా తెలుసు!

ఇతరులు వారి అనుభవ జ్ఞానం ప్రకారం తింటే పాపం వస్తుందని, దాని ద్వారా సమస్యలు, రోగాలు వస్తున్నాయని చెబుతున్నారు. ఇంకొకరు చెప్పింది వినండి కాని గ్రుడ్డిగా నమ్మకండి. అది నేనైనా కావచ్చు, బ్రహ్మ దేవుడు అయినా కావచ్చు. మేము చెప్పింది సరైనదే కావచ్చు, కాకపోవచ్చు. అందువలన ఆచరణ చేసి చూడండి. ప్రతీది మీరు మీ అనుభవజ్ఞానం ద్వారానే తెలుసుకోవాలి.

కాబట్టి ఒక రోజు తిని చూడండి, ఒక రోజు తినకుండా చూడండి. ఇలా కొన్ని రోజులు సాధన చేస్తే ఎం చేయాలనేది మీకే తెలుస్తుంది. దాన్ని బట్టి మీరు తినాలా, వద్దా అనేది నిర్ణయించుకోండి. ఇంకొకరి జ్ఞానం మీ అనుభవజ్ఞానం కాదు. ప్రతీది మీరు అనుభవ పూర్వకంగా తెలుసుకోవాలి.

నేను ఒకసారి క్లాస్ చెప్పటానికి వెళ్ళినప్పుడు ఒకాయన సార్, మాంసం తినవచ్చా, మాంసం తింటే పాపం-కర్మ అంటుకుంటుందని, తినకూడదని చాలా మంది చెబుతున్నారు, అని అడిగాడు. అప్పుడు నేను పైన చెప్పిన సమాధానాన్నే ఆయనకీ చెప్పాను. అప్పుడు అతను మిగతా వారి సలహా ప్రకారం మాంసాహారం బలవంతంగా తినడం ఆపేసినా, నా క్లాస్ విన్నాక మళ్ళీ అతను తినడం మొదలుపెట్టాడు. ఆరు నెలల తర్వాత అతను నన్ను కలిసి ఇలా చెప్పాడు: సార్, రెండు నెలలు మీరు చెప్పినట్టు ప్రేమతోటి తిన్నాను. ఆ తర్వాత చాలు ఇక ఆపెయ్యి అని నాకు లోపల నుంచి అనిపించింది. ఇప్పటికి నాలుగు నెలలు అయ్యింది తినడం మానేసి అని చెప్పాడు.

ఇంకొక అతను కోరిక చంపుకుని మాంసాహారం ఆపేయ్యడం వల్ల అతనికి వణుకుడు రోగం వచ్చిందట. తర్వాత డాక్టర్‌ను సంప్రదిస్తే మళ్ళీ మాంసాహారం

తినమని సలహా ఇచ్చారట. అప్పుడు తింటే అనారోగ్యం తగ్గిందట. ఆ తర్వాత నా క్లాస్ విని నా సలహా ప్రకారం తినడం వల్ల అతను సహజంగా మాంసాహారం తినకుండా ఉండగలుగుతున్నాడు.

ఇంకొకరికి పదేండ్ల క్రితం పెండ్లి అయింది, కానీ వారికి పిల్లలు లేరు. వాళ్ళు భద్రాచలంలో ఉంటారు. ఎంతమంది డాక్టర్లను సంప్రదించినా కూడా వాళ్ళకు పిల్లలు కలగలేదు. తర్వాత ఎవరి ద్వారానో ధ్యానం చేస్తే పిల్లలు పుడతారని తెలుసుకున్నారు. అందువల్ల ఆధ్యాత్మికతలోకి వచ్చి ధ్యానం చేసి మాంసాహారం తినడం బలవంతంగా ఆపేసారు. అయినా కూడా వాళ్ళకు పిల్లలు పుట్టలేదు. అతడు నన్ను కలిసి తన సమస్య చెప్పాడు. సార్... నాకు మాంసాహారం తినాలని కోరిక ఉంది, కాని తింటే పాపం రాదా, ఏమన్నా కొత్త కష్టాలు వస్తాయా? అని అడిగాడు. అప్పుడు నేను అతనికి మాంసాహారం తినని వాళ్ళకు కష్టాలు లేవా, శరీరం మాంసాహారం కావాలని కోరుతోంది. కనుక శరీరం యొక్క కోరిక తీర్చేంత వరకూ మీకు పిల్లలు పుట్టరు అని చెప్పాను.

నా సలహా ప్రకారం వాళ్ళు మాంసాహారం తింటూ, డాక్టర్లు చెప్పిన ప్రకారం మందులు వేసుకున్నారు, రెండు నెలలు గడిచినా ఫలితం రాకపోవడంతో, ఆ మందులను కూడా వాడడం ఆపేసి

పూర్తిగా న్యూ ఎనర్జీ కాన్సెప్ట్‌ను ఫాలో అవుతూ ధ్యానం చెయ్యడం వల్ల, వాళ్ళకు 4నెలల తర్వాత ఫలితం వచ్చింది. అతను ఫోన్ చేసి సార్, నాభార్య ఇప్పుడు గర్భవతి, మీరు చెప్పినట్టు చెయ్యడం వల్ల మాకు అన్ని రకాల సమస్యలు తగ్గుతున్నాయి అని ఎంతో ఆనందంగా చెప్పాడు.

ఆ తర్వాత వాళ్ళు నన్ను పాప బారసాలకు రమ్మని ఆహ్వానించారు. నేను అక్కడకు వెళ్ళిన తర్వాత అతను నన్ను అక్కడ ఉన్న వాళ్ళందరికీ పరిచయం చేసి ఈయన చెప్పిన సలహాలను పాటించడం వలనే నాకు పాప పుట్టిందని చెప్పాడు. ఆ తర్వాత నేను భోజనం చేస్తున్నప్పుడు, నాకు అక్కడ మాంసాహారం కనిపించలేదు. అప్పుడు నేను అతనిని - ఏంటయ్యా బాబు మాంసాహారం తింటేనే పాప పుట్టింది కదా, మరి ఎందుకు మాంసాహారాన్ని వండలేదు అని అడిగాను. అతను చెప్పిన సమాధానం ఏమిటంటే అన్ని ప్రాణులను చంపడం అవసరమా అనిపించింది సార్ అందుకే పెట్టలేదని చెప్పాడు. వెరీగుడ్ నీ లోపల నుంచే సహజంగా వచ్చింది కదా, దీనినే కొనసాగించమని సలహా ఇచ్చాను.

అలాగే ఒకతను ఖమ్మంలో ఉండేవాడు. అతనికి పెళ్ళై నాలుగేళ్ళు అయినా కూడా పిల్లలు పుట్టలేదు. ఎంత మంచిగా ఉన్నా, ఎన్ని గంటలు ధ్యానం చేసినా కూడా వాళ్ళకు ఫలితం రాలేదు.

నా దగ్గరకు వచ్చినప్పుడు నేను చెప్పాను - మీకు ఏది తినాలని అనిపిస్తే అది తినండి, ఎందుకంటే పిల్లలు పుట్టవలసింది శరీరం లోనే కదా, కాబట్టి శరీరం యొక్క కోరికను తీర్చినప్పుడే అది మీ కోరిక తీరుస్తుంది అని. కాని అతను ఇది చేయడానికి చాలా భయపడ్డాడు. సార్, నేను ధ్యానం చేస్తూ ఎంతో పుణ్యాన్ని కూడగట్టుకున్నాను, మాంసాహారం తింటే పాపం వస్తుందేమో, నీచస్థితికి పడిపోతానేమో, పాపం అంటుకుని సమస్యలు వస్తాయేమో కదా అని చెప్పాడు.

అప్పుడు నేను, మీరు ఎన్ని రోజులు పాప-పుణ్యాల్లో ఇరుక్కుంటారు? మీరు పాప-పుణ్యాలకు అతీతంగా చేరినప్పుడే మీ కోరిక తీరుతుంది, అలాగే మీరు ముక్తిని కూడా పొందుతారని చెప్పాను. కాబట్టి ఇప్పటి నుంచి మీరు పాపం అని భావిస్తున్న పనులనే చేస్తూ, వాటితో మీరే నన్ను దివ్యత్వం వైపుకి తీసుకు వెళ్ళమని చెప్పండి. అదేవిధంగా మీరు పుణ్యం అని భావిస్తున్న పనులను చేస్తూ, వాటితో కూడా మీరే నన్ను దివ్యత్వం వైపుకి తీసుకువెళ్ళమని చెప్పండి. తక్కువ రిస్క్‌తో కూడుకున్నవి బాహ్యంగా చేయండి, మిగతావాటిని మనసులోనే ఊహించుకుంటూ దాని ద్వారా దైవం వైపు పయనించండి. ఇలా చేస్తేనే మీరు ఎదుగుతారు మరియు అప్పుడే మీరు

కోరుకున్న ఫలితాలు వస్తాయి. ప్రస్తుత స్థితిలోనే, అంటే పాప-పుణ్యాల స్థితిలోనే ఉంటే, మీకు చచ్చినా ఫలితాలు రావని నేను చెప్పాను.

చాలా రోజులు అంతరంలో ఘర్షణ పడిన తర్వాత చివరిగా మాంసాహారాన్ని నేను చెప్పినట్టుగా అనుకుని తిన్నాడట. అలా తిన్న 3నెలల తర్వాత వాళ్ళ వైఫ్ గర్భవతి అని తెలిసిందట. అప్పుడు నాకు ఫోన్ చేసి చాలా ఆనందపడుతూ ఈ విషయాన్ని చెప్పాడు. ఇప్పుడు నాకు తెలిసింది సార్, ఇప్పటి నుంచి నేను ఏది చేసినా మంచి-చెడు అనే భావనలో కాకుండా అంతా దివ్యమనే భావనలో చేస్తేనే ఫలితాలు వస్తాయని, నాకు సృష్టిరహస్యం అర్థమయ్యిందని నాతో చెప్పాడు.

కాబట్టి నేను చెప్పదల్చుకున్నది ఏమిటంటే, నిజానికి మాంసం తినడమనేది పాపమే అయితే వాళ్ళకు పిల్లలు ఎలా పుట్టారు, పాపం చేయడం వలన సమస్యలు పెరగాలే గాని మరి ఎలా తరిగిపోతున్నాయి? దయచేసి దీనిని అర్థం చేసుకోండి.

మీరు ఎక్కడ ఉన్నారో అక్కడ నుంచి ఒక్కొక్క మెట్టు ఎక్కండి. న్యూ ఎనర్జీలో ఎక్కడా మాంసాహారం తినకూడదనే నియమమే లేదు, కానీ ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే - న్యూ ఎనర్జీ కాన్సెప్ట్‌ను ఫాలో అవుతున్న 90% మంది

సహజంగానే మాంసాహారాన్ని తినడం లేదు. మిగతావారు ఇప్పటికీ మాంసాహారాన్ని తింటున్నారు, అయినా కూడా వారికి అద్భుతమైన ఫలితాలు వస్తున్నాయి.

ఎప్పుడైతే మీరు న్యూ ఎనర్జీ కాన్సెప్ట్‌ని ఫాలో అవుతూ ధ్యానం చేస్తారో, అప్పుడు కొత్తశక్తి మీ లోపలకి వచ్చి మీకు ఏది అనవసరమో దానిని మీకు సహజంగా దూరం చేస్తుంది. దాని పట్ల మీకున్న ఆసక్తి, కోరిక సహజంగా తగ్గిపోతుంది. కాబట్టి దయచేసి మీ కోరికలను చంపుకోకుండా జయించండి అని నాకు ఉన్న అనుభవజ్ఞానం ద్వారా, నాకు వచ్చిన ఫలితాల ద్వారా, నేను మీకు సలహా ఇస్తున్నాను, ఆ తర్వాత మీ ఇష్టం.

** ఈ లింక్‌ని క్లిక్ చేసి ఆడియోలు వరుసగా వింటే మరియు టాపిక్స్ చదివితే, మీకు న్యూఎనర్జీ-అద్వైతం కాన్సెప్ట్ స్పష్టంగా అర్థమవుతుంది. http://darmam.com/important-topics.html

## విరాళాలు

ఈ న్యూ ఎనర్జీ కాన్సెప్ట్‌ను ఆచరించి లబ్ధి పొందినవాళ్ళు మరెవరైనా విరాళాలు ఇవ్వదల్చుకుంటే, ఈక్రింద చెప్పిన బ్యాంక్ ఎకౌంట్‌లో డబ్బులు వేయగలరు. మీ

సహాయం న్యూ ఎనర్జీ జ్ఞానాన్ని చాలామందికి పంచడంలో మాకు ఉత్తేజాన్ని, ప్రోత్సాహాన్ని అందిస్తుంది. A/C Detalis: P.Sreedhar, SBI A/C No: 30603897922, Branch: Hanumakonda, IFSC Code: SBIN0003422. Mobile No: 9390151912. This number also has googlePay and PhonePe.

## ధ్యానం చేసే విధానం

సుఖాసనంలో కూర్చుని లేదా పడుకుని, కళ్ళు రెండూ మూసుకుని, సహజంగా జరుగుతున్న "ఉచ్ఛ్వాస-నిశ్వాస"లను మీరు ప్రశాంతంగా హాయిగా నిశ్చలంగా ఉంటు గమనించండి. ఆలోచనలు వస్తున్నా వాటితో మీరు చురుకుగా పాల్గొనకుండా, కేవలం వాటిని గమనిస్తూనే శ్వాస మీద ధ్యాస పెట్టండి. ఇలా ప్రశాంతంగా గమనిస్తూ ఉంటే శ్వాస క్రమ క్రమంగా చిన్నదవుతూ భ్రూమధ్యంలో అంటే మూడవ కన్ను వద్దకు తనంతట తాను సహజంగా చేరుకుని ఆగిపోతుంది. అప్పుడు ఆలోచనా రహిత స్థితి సహజంగా లభిస్తుంది. దీని వలన ఇక్కడే అనంతంగా ఉన్న న్యూ ఎనర్జీ మీలోకి ప్రవేశిస్తుంది. అలాగే మీకు ఆత్మ జ్ఞానం కూడా లభిస్తుంది. న్యూ ఎనర్జీ సహాయంతో జ్ఞానాన్ని ఆచరిస్తే, ఆలోచనలతో సహా మీలోని భాగాలన్నీ ఎదిగి దివ్యమైన శక్తులుగా పరివర్తన చెందుతాయి. అలాగే దైవంతో మిమ్మల్ని కలిపే సామర్థ్యం న్యూ ఎనర్జీకి

ఉండడం వలన, మీరు దివ్య-మానవుడిగా పరివర్తన చెంది ఆనంద స్థితిలో ఉండిపోతారు. ఈ ధ్యానాన్ని ఎవరైనా, ఎప్పుడైనా, ఎక్కడైనా, ఏ సమయంలోనైనా, ఎంత సమయమైనా చేసుకోవచ్చు. ప్రతిరోజు కనీసం 30 నిమిషాలైనా ధ్యానం చేయండి. అలాగే మీరు ఏ పని చేస్తున్నా, ఆ పనిని శ్వాస మీద ధ్యాస పెడుతూ చేయండి. ఇలా పనిని మరియు ధ్యానాన్ని కలిపి చేయడం వలన ఆ పనులలో కూడా సృజనాత్మకత నెలకొంటుంది. దీని వలన ఆ పనులను ప్రశాంతంగా, సరదాగా, ఆడుతూ-పాడుతూ, ఎలాంటి అలజడి లేకుండా చేయగలుగుతారు.